ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 13 అక్టోబరు , 2026 | పేజీలు : 4




ఎకరాకు 30వేల నష్టపరిహారం చెల్లించాలి

# అధికారుల నిర్లక్ష్యం...
# ఎండలో తీవ్ర అగచాట్లు

## సర్వే పేరిట కాలయాపన...

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** ప్రభుత్వ ఉత్తర్వుల అమలు కోసం 1057 సర్వే నెంబర్ గల భూముల స్వాధీనంపై జిల్లా సర్వే, రెవిన్యూ అధికారుల ఆధ్వ ర్యంలో డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు రైతులకు నోటీసులు కూడా అందజేశారు. నోటీసులు అందుకో వడంతో రైతులు సోమవారం ఉదయం 9గంటలకే తమ పొలాల వద్దకు చేరుకుని అధికారుల కోసం నిరీక్షించడం ప్రారంభించారు. స్వాధీనం ప్రక్రియ నత్త నడకన సాగింది. రెవిన్యూ అధికారులు మధ్యాహ్నం 12 గంటలకు వచ్చారు.

**మండుటెండలో రైతుల అవస్థలు**

మధ్యాహ్న సమయానికి ఎండ తీవ్రత పెరిగి నెత్తిమీద సూర్యుడు భగభగలాడుతున్న రైతులు కాదనలేదు. తెచ్చుకున్న కొద్దిపాటి మంచినీళ్లు అయిపోయిన అధి కారులు వస్తారు సర్వే చేస్తారు మనం లేకపోతే ఇబ్బంది అవుతుందనే భయంతో ఇబ్బందులు అన్నిం టిని ఓర్చుకుని కూర్చున్నారు. కాని అధికారులకు



మాత్రం రైతుల కష్టాలు చీమకుట్టినట్లైనా అనిపించ లేదు.

**భోజనం వంకతో సర్వే నిలిపివేత**

ఎదురుచూసి విసిగి చెందిన రైతులు కడుపు నింపుకో వడం కోసం భోజనానికి వెళ్లిన సమయంలో ఈ సర్వే జరిగితే పరిస్థితి ఏమిటని సర్వే జరిగే సమయంలో రైతులు వారి భూమి మీద ఉండాలని, లేకుంటే పరి స్థితి ఏమిటనే భయంలో రైతులు అధికారుల కోసం నిరీక్షించారు. అయితే ఎట్టకేలకు అధికారులు మాత్రం మధ్యాహ్నం 12 గంటల సమయానికి సర్వేని ప్రారంభించడానికి వచ్చారు. కనీసం రెండు గంటలైన సర్వే పూర్తికాకముందే భోజనం వంకతో సర్వే ముగించారు. ఈ రోజు జెఎసి మీటింగ్ ఉంది. ఈ సర్వే ఇంతేనని వెళ్లిపోయారు. ఈ సర్వే ద్వారా అన్న రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా లేదా అన్నది రైతులతో తీవ్ర ఉత్కంఠను రేపుతుంది.





## నాణ్యమైన వస్త్రాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మునుగోడు:** వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించి, వారి మన్ననలు పొందినప్పుడే వ్యాపార రంగంలో రాణించడా నికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.వ్యాపా రులు వినియోగదారుల నమ్మకాన్ని సంపాదిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మునుగోడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిత్య లక్ష్మి షాపింగ్ మాల్‌ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించి,షాపింగ్ మాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.నూత నంగా వ్యా పార రంగంలోకి అడుగుపెట్టిన నిర్వాహకులు వినియోగదా రులకు నాణ్యమైన వస్త్రలను అందుబాటులో ఉంచుతూ,వారి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. వినియోగదారుల సంతృప్తి, నమ్మకమే వ్యాపార అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యంను షాపింగ్ మాల్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రైతు సంఘం జిల్లా కార్య దర గురజా రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, బొమ్మరబోయిన లాలయ్య, చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్, ఉప్పునూతల రమేష్, కట్కూరి లింగస్వామి పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ ధర్నా చౌక్ ఎత్తివేత దుర్మార్గం

### జాజుల లింగంగౌడ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ రాజ ధాని ఢిల్లీలోని చారిత్రాత్మక జంతర్ మంతర్ ధర్నా చౌక్‌ను ఎత్తివేయడం, నిరస నలపై ఆంక్షలు విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవ స్థలో ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు, తమ న్యాయమైన హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసనలు తెలిపేందుకు ధర్నా చౌక్‌లు ఎంతో కీలకమైన వేదికలని ఆయన పేర్కొ న్నారు. భావప్రకటన స్వేచ్ఛను అణచివే సేలా ప్రభుత్వాలు వ్యవహరించడం సరైంది కాదని హితవు పలికారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ దశాబ్దాలుగా అనేక ప్రజా ఉద్యమాలకు, సామాజిక న్యాయ పోరాటాలకు, వివిధ వర్గాల హక్కుల సాధనకు ప్రధాన వేదికగా నిలిచిం దని ఆయన తెలిపారు. తక్షణమే ఈ నిర్ణ యాన్ని వెనక్కి తీసుకుని ధర్నా చౌక్‌ను పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## ఆటపాటలతో చదువుపై ఆసక్తి పెంచాలి

### పిల్లల సంరక్షణలో డే కేర్ ప్లే స్కూల్స్ ఎంతో ఉపయోగకరం

### పన్ టోన్ డే కేర్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** చిన్ననాటి నుంచే పిల్లలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా,ఆటపాటలతో చదువుపై ఆసక్తి పెంచేలా విద్యాబోధన అందించే పన్ టోన్ డే కేర్ ప్లే స్కూల్‌లో తమ పిల్లలను చేర్పించాలని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రు లకు సూచించారు.సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పన్ టోన్ డే కేర్ ప్లే స్కూల్‌ను ఆమె ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుత బిజీ జీవితంలో ఉద్యోగాలు,ఇతర పను లతో తీరిక లేకుండా గడు పుతున్న తల్లిదండ్రులకు డే కేర్ ప్లే స్కూల్స్ ఎంతో ఉప యోగకరంగా ఉంటాయని తెలిపారు.చిన్నపిల్లల సంర క్షణ విషయంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను అధిగమించేందుకు ఇలాంటి కేంద్రాలు దోహద పడతాయన్నారు.పిల్లలకు రోజంతా సంరక్షణ అందించ డంతో పాటు, ఆటపాటల ద్వారా నేర్చుకునే అవకా శాలు కల్పించడం వల్ల వారిలో చదువుపై ఆసక్తి, సృజ నాత్మకత పెరుగుతాయని పేర్కొన్నారు. పట్టణంలోని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ డిప్యూటీ కమిషనర్ అష్రఫ్ అలీ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి,కార్పొరేటర్ అల్లి సుభాష్, పాఠశాల నిర్వాహకురాలు కట్ట హెప్ సి బా రాణి,మోజెస్ ప్రేమ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ ఏఆర్ కానిస్టేబుల్ – ఎస్‌పి అభినందన

**ప్రజాపక్షం/నల్లగొండ :** ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2026 అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఏఆర్ కానిస్టేబుల్ ను జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అభినందించారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న బి.పురుషోత్తం రావు బెంగళూరులో అక్టోబర్ 4 నుంచి 10 వరకు నిర్వహించిన ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో భారతదేశం తరపున పాల్గొ న్నారు. 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో తన ప్రతిభను ప్రదర్శిం చారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాదపూర్వ కంగా కలిసిన పురుషోత్తం రావును ఎస్పీ అభినందించారు. విధి నిర్వహ ణతో పాటు క్రీడలపై ఆసక్తిని కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని ఎస్‌పి పేర్కొన్నారు. అడ్మిన్ ఆర్ఐ సంతోష్ పాల్గొన్నారు.





## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఇటీవలే బీబినగర్ కేపాల్ రైల్వే ట్రాక్ వద్ద గొర్రెలపైకి రైలు దూసుకెళ్ళిన ఘటనలో దాదాపు 400 పైగా మూగజీవులు మృత్యువాత పడిన బాధిత జూలూరు అలీనగర్ వాసి కాపరి బాలముని కృష్ణయ్య ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో ఆదివారం భువనగిరి మాజి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.సోమవారం బిఆర్ఎస్ భువనగిరి నియోజక ఇంచార్జ్ రాష్ట్ర గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్ యాదవ్ రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇతర ముఖ్య నాయకులు కూడా మానవత్వం చాటుతూ తోచినంతగా నగదు రూపంలో సహాయం చేస్తు భరోసా ఇస్తున్నారు.ప్రభుత్వం తగిన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి పట్టణంలోని పెద్దచెరువు కట్టపై పునఃనిర్మాణం పూర్తి చేసుకుని నూతన కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా ముందస్తు పూజ లు చేశారు.మహాగణపతి పూజ,అఖండ దీపారధన, రక్షా బంధనం, మంగళమారతే, అగ్నిప్రతిష్ట, మంగళ హారతి,మంత్రపుష్పం వంటి కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దివిస్ పరిశ్రమ యాజమాన్యం సిఎస్ఆర్ నిధులను రూ.12.18కోట్లు కేటాయించినట్లు జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్,మేనేజర్ కిషోర్ లు తెలిపారు.అక్షయ పాత్ర పౌండేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వంటగది నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. అల్పాహారం పథకంలో భాగంగా సుమారు 50వేల మంది విద్యార్థులకు లబ్ధిచేకురుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివిస్ పరిశ్రమ జిఎం పెండ్యాల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందిచడం ద్వారా ఆరోగ్యం మేరుగుపడుతుందని తెలిపారు. అక్షయ పాత్ర పౌండేషన్ సమన్వయంతో ఈ పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అక్షయ పాత్ర అధ్యక్షులు సత్య గౌరచంద్రదాస స్వామిజీ, సిఈఓ కౌంతీయదాస స్వామిజీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,దివిస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులో నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణికి వస్తుంటారని, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తికరంగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర,జిల్లా,డివిజన్,మండల స్థాయిల్లో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్షించి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. తిరస్కరించాల్సి వస్తే స్పష్టమైన కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు.ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 68, ఇతర శాఖలకు 57,మొత్తం 125 దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రేమ్ కరణ్ రెడ్డి,డీఆర్ఓ దశరథ్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సర్వ మానవాళికి ఆదర్శం మహమ్మద్ ప్రవక్త



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సర్వ మానవాళికి ఆదర్శం మహమ్మద్ ప్రవక్త జీవితం అని సదర్ జమీ అత్ ఉలెమా తెలంగాణ రాష్ట్ర నాజిమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ, హ్రజత్ మౌలానా షాహ్ సయ్యద్ ఎహ్ సానుద్దీన్ రషాది సాహబ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్‌లో జల్సాఏ సీరతున్నబీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మత పెద్దలు ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్ర శాంతి, సహనం, సోదరభావం గురించి ప్రసంగించారు. నేటి సమాజాన్ని అనేక చేడు రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయని వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించి వారి దువాను పొందారు. ఈకార్యక్రమంలో హ్రజత్ మౌలానా, సహు సయ్యద్, ఎహ్‌సానుద్దీన్ రషాది సాహబ్, ఖతీజ్ ఎఈ ఈదేన్ ముఫ్తి, సయ్యద్ అమ్జద్ అలి సాహెబ్ ఖాస్మి, హ్రజత్ మౌలానా ముస్తీ అహ్మద్ ఉల్లా నిసార్ సాహబ్ ఖాస్మీ నాజీమ్ దారుల్ ఉలూమ్ రశేదియా మెహెదిపట్నం, హజరత్ గౌస్ మొహియుద్దీన్ సాహబ్ సదర్ జమీఅత్ ఉలెమా చింతపల్లి, ముఫ్తి రిజ్వాన్ ఖాస్మీ, మొహమ్మద్ నజీరుద్దీన్ మౌలానా ఖాస్మీలు, ముస్లీం మత పెద్దలు, ఖతీబులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సుల్లో ఇంటర్న్ షిప్ శిక్షణ




**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో వృద్ధి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు హెల్త్ కేర్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లో ఇంటర్న్ షిప్ శిక్షణ అందిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం హెల్త్ కేర్ విద్యార్థులు గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ విద్యార్థులు అంజలి డిజిటల్ ఫోటో స్టూడియోలో శిక్షణ పొందుతున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితంకాకుండా, క్షేత్రస్థాయిలో అనుభవాన్ని సంపాదించుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని భవిష్యత్తులో ఉపాధి, అవకాశాలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ రాము అన్నారు. ఈకార్యక్రమంలో ఒకేషనల్ కో ఆర్డినేటర్ హైమావతి, ట్రైనర్ అట్ల హైమావతి, ఉపాధ్యాయులు రమేష్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
ఎమ్మెల్సీ ఓటు నమోదుపై పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం

**ప్రజాపక్షం/నడిగూడెం:** త్వరలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ నమోదు చేయించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామంలో జరిగిన మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, గతంలో ఓటు నమోదు చేసుకున్న వారు సైతం జాతా ఓటర్ జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు. ఈ విషయాన్ని పట్టభద్రులకు వివరించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చేప్పేలా చూడాలని, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విద్యా సమస్యలపై గళం వినిపించాలంటే అర్హులైన విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులు,నిరుద్యోగులు విదిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. నాయకులు ఓటర్ నమోదు విషయంలో ఆలసత్వం వహించకుండా గ్రామాలు, వార్డుల వారిగా తిరిగి అర్హులైన పట్టభద్రులందరిని గుర్తించి ఓటర్‌గా నమోదు చేయించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే సాధారణ ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా సమిష్టిగా పనిచేస్తే బిఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళాసేవ ప్రతిభ అవార్డు అందుకున్న ధనుంజయనాయుడు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, ప్రజా కళాకారుడు, బిసి ఉద్యమకారుడు, వామపక్ష ఉద్యమనేత దూళిపాళ ధనుంజయనాయుడు 2026 కళాసేవ ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లోని అలైడ్ అర్టిస్ట్ ఆడిటోరియం శ్రీముఖి కాంప్లెక్స్‌హిమాయత్‌నగర్ హైద్రాబాద్‌లోని అలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ వారి 24వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్చంద సేవ సంస్థలకు స్వచ్చంద ఉద్యమకారులకు జానపద కళాకారులకు అవార్డులు ప్రకటించి ప్రధానం చేశారు. ఈసందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం పట్ల తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. పేదవాడిని మరింత పేదవాడుగా చేసే విధానాలని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యంగా కార్మిక చట్టాలను రద్దు చేయడం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం, ఉపాధి హామీ చట్టాలు తీసుకరావడం లాంటి చర్యలు ఇందుకు దోహదం చేస్తున్నాయని అన్నారు.

## కటారి లింగయ్య మృతి తీరనిలోటు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కామ్రెడ్ కటారి లింగయ్య (85) మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటు అని పలువురు నాయకులు అన్నారు. సోమవారం పార్టీ సీనియర్ నాయకులు కామ్రెడ్ లింగయ్య అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన భౌతికకాయంపై అరుణ పథకాన్ని కప్పి పూలమాలలువేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకు మాట్లాడుతూ లింగయ్య బతికున్న కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాపోరాటాలలో పాల్గొని విజయవంతం చేసేవారన్నారు. అంతేకాకుండా పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, దుగ్గి బ్రహ్మం, ఇందిరాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు జడ అంజి పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ మెంబర్‌గా ఎంఎ రహీం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎంఎ రహీంకు లైన్స్ క్లబ్ మెంబర్‌గా అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల జరిగిన లైన్స్ క్లబ్ ఎన్నికల్లో ఆయన లైన్స్ క్లబ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సీతారాంపురం గ్రామానికి చెందిన రహీం ఈ స్థాయికి ఎదగడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ బాల్యమిత్రులు, గ్రామస్థులు ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఎంఎ రహీం మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, ప్రజాసేవలో ముందుండి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తనను సన్మానించిన బాల్య మిత్రులకు, గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సోమయ్య, పాల సంఘం చైర్మన్ వెంకన్న, శ్రీనివాస్, రవి, మనోహర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/మునగాల:** తీవ్రమైన వర్షభావం వల్ల వేసిన పంటలు ఎండిపోయి, బోర్లు, బావుల కింద పెట్టిన పంటకు సరైన విద్యుత్ అందక పంటలన్ని ఎండిపోతున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం రైతులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్క గ్రామాలలో బావులు బోర్ల కింద వేసిన వరి చిరుపొట్ట దశకు వచ్చింది. ఈ సమయంలో విద్యుత్ కోతల వల్ల వరి పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. రైతులకు 24గంటల విద్యుత్‌ను అందించి ఎండిపోతున్న పంటపొలాలను కాపాడాలన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30వేల నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఉపేందర్‌రెడ్డి, ఎసిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## పోలీసులు తక్షణమే స్పందించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. అధికారులు బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి భరోసా కల్పించాలని ఆదేశించారు. ప్రజారక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులకి అన్యాయం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించకుండా అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కై అర్హులైన నిరుపేదలకు, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని పొనుగోడు గ్రామానికి చెందిన వికలాంగ యువకుడు మద్దెమడుగు అరవింద్ సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో మండల అభివృద్ధి అధికారికి అర్జి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి లక్ష యాభైవేలం రూపాయల లోపు ఆదాయం ఉన్నవారికి మాత్రమే ఇవ్వాల్సి ఉండగా మూడు లక్షలపైబడిన వారికి, ఫోర్ వీలర్ కలిగిన వారికి , ఒకే కుటుంబ సభ్యులపై నాలుగు ఎకరాలపొలం ఉన్న వారికి పైరవి ద్వారా లబ్ధిదారులుగా మారిపోయారని అన్నారు. ఈ విషయంపై ఎంపిడివో, కలెక్టర్ తక్షణమే స్పందించి అనర్హులను తొలగించి నిజమైన నిరుపేద అర్హులకు అందించాలన్నారు.




## రైతులు నష్టపోకుండా పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** రైతులు నష్టపోకుండా పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ అన్నారు. సోమవారం మండలంలోని కేసారం గ్రామ రైతు వేదిక నుంచి రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ నిపుణులు, ఉన్నతాధికారులు రైతులతో మాట్లాడి యాసంగి పంటల సాగుపై పలు సూచనలు అందించారని తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో నీటిలభ్యత తగ్గే అవకాశం ఉందని, భూగర్భజలాలు ఇప్పటికే తగ్గిపోవడంతో పాటు రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరాపైనా ఒత్తిడి ఉండవచ్చన్నారు. తక్కువ నీటితో 45 నుంచి 60 రోజుల్లో పంట చేతికొచ్చే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓ వేణుమాధవరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ యాదగిరి, హార్టికల్చర్ అధికారి నాగయ్య, డిప్యూటి తహశీల్దార్ లాలు, ఏఓ కృష్ణ సందీప్, ఎంపిడిఓ బాలకృష్ణ, సర్పంచ్ రేకారమణ, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సిపాలిటి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. మున్సిపాలిటి పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించి, పట్టణసమగ్రాభివృద్ధికి కృషి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న, 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటర్‌గా నమోదు

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రాదాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అనంతగిరి మండలంలోని చనుపల్లి గ్రామంలో మండల నాయకులతో కలిసి ఓటర్ నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భగా మండల నాయకులకు దిశానిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటర్‌గా నమోదు చేయించే బాధ్యతను నాయకులందరూ సమన్వయంతో చేపట్టాలని కోరారు. పట్టభద్రుల ఓటర్ నమోదు అనేది కేవలం ఒక ప్రక్రీయ మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో తమ హక్కులను, అభిప్రాయాలను వ్యక్తపర్చడానికి లభించిన కీలకమైన అవకాశమని అన్నారు. ఇప్పటికే ఓటర్‌గా నమోదైనవారిని, ఇంకా నమోదు కానివారిని గుర్తించి అర్హులైన వారు ఎవరు మిగిలిపోకుండా సమగ్ర కార్యచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నల్లా భూపాల్‌రెడ్డి, ధన్వంతరెడ్డి, మట్టపల్లి పుల్లయ్య, మట్టపల్లి సైదులు, మత్స్యశాఖ చైర్మన్ లింగ శేషయ్య, తవనబోయిన వెంకటేశ్వర్లు, మోషబోసు, అఫ్జల్ పాల్గొన్నారు.



## వ్యవసాయానికి నిరంతరం కరెంట్ ఇవ్వాలి

**ప్రజాపక్షం/త్రిపురారం:** రైతులు సాగు చేసుకున్న పంటలకు నిరంతరం కరెంట్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు గోస పడుతున్నారని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే నోముల భగత్‌మార్ అన్నారు.సోమవారం బాబూసాయిపేట రోడ్డు నుండి త్రిపురారం ప్రధాన సెంటర్ వరకు మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి భారీర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటర్లో కాలిపోయిన వ్యవసాయ మోటార్లు,ఎండిపోయిన వరిపైర్లు రోడ్డుపై ఉంచి ధర్నా చేశారు.ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తలాపున కృష్ణమ్మ ఉన్న సాగు, తాగునీరు ఇవ్వలేని కాంగ్రెస్ అసమర్ధత ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు వ్యతిరేఖ విధానాలను అవలంబించడం వల్ల వ్యవసాయ రంగాపూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రైకార్ ఛైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు భైరం కృష్ణ, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ జయరాంనాయక్, మహిళా అధ్యక్షురాలు వనజ సుశీలా నాయక్,హనుమంతునాయక్, అనుముల శ్యాంసుందర్ రెడ్డి,అనుముల శ్రీనివాస్, కలకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుపై ఐక్య సంఘాల నాయకులతో కలిసి బైఠాయించి నిరసన తెలిపి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో దివ్యాంగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని నేటికి అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసిందని మండిపడ్డారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి జహీర్‌బాబా, జయకృష్ణ, కురి నాగయ్య, నల్గొండ నాగయ్య, ఏలె జానయ్య, వీరమల్ల యాదగిరి, ఎరుకల రవి గౌడ్ పాల్గొన్నారు.

## సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్‌రాజ్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 86 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ శిరీష, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డిలతోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిండి ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీరు అందించాలి

**ప్రజాపక్షం/డిండి;** డిండి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు తక్షణమే సాగునీరు అందించాలని బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా. గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి డిండి మండల అధ్యక్షులు సింకారు సైదా ఆధ్వర్యంలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందించి, వారి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ డిండి మండల కేంద్రంలో బిజెపి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న రైతులు సకాలంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి డిండి మండల ఇంచార్జీ నక్క వెంకటేష్‌యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు లాలునాయక్, నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ, భాస్కర్, ప్రవీణ్, శేఖర్, పుష్పలత, మండల అధ్యక్షులు సైదా, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారావు, కందుకూరు సర్పంచ్ కొండల్ పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి మంచినీరు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రతి గడపకు మంచినీరు అందించే లక్ష్యంగా సర్పంచ్ నాతాల వెంకట్ రెడ్డి చేసిన కృషి ఫలించింది. మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో గత 50 రోజుల నుండి గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో మోటార్ లైన్లు, మిషన్ భగీరథ లైన్లు కలిపి సుమారు 60 ప్రాంతాల్లో పెద్ద గుంటలు తొవ్వించి, గేట్ వాలులు, పైపులు, కప్లింగులు, కేసింగులు అమర్చి నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయించారు. దీంతో గ్రామంలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీరు అందుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ కృషి ఫలితంగానే నేడు గాజులమల్కాపురం గ్రామంలో ఇంటింటికి మంచినీరు లభిస్తుందని ప్రతి గ్రామంలో సర్పంచ్‌ను ఆదర్శంగా తీసుకొని మంచినీరు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చింతలపాలెం :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 2వ వార్డు మెంబర్ చింతిరాల సురేందర్ పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీకి చెందిన సురేఖ తండ్రి రవితేజ, రామాంజనేయులు తండ్రి నాగయ్యలకు చెక్కులను అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందజేయడంలో తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగరాజు, సిహెచ్ శ్రీను, సిహెచ్ శేఖర్, కోటేశ్వర్ రావు, గోపి, సూరిబాబు పాల్గొన్నారు.

## ఎలినినో ప్రభావంపై టెలీకాన్ఫరెన్స్



**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఎలినినో ప్రభావంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, పలువురు అధికారులచే జిల్లా, మండల స్థాయి అధికారులకు రైతునేస్తం టెలికాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా మండల స్థాయి అధికారులు రైతువేదికులో పాల్గొన్నారు. ఎలినినో ప్రభావంతో ప్రజలకు తీవ్ర మంచి నీటి ప్రభావం ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమున్న వరి పంట లాంటి వాటిని సాగు చేయవద్దని అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మండల తహశీల్దార్ బి. శ్రీకాంత్, ఎంపిడిఓ పి. ఝాన్సీ, వ్యవసాయ అధికారి గణేష్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ప్రసన్న లక్ష్మి, ఎఈఓ సత్యం, వివిధ గ్రామాల జిపిఓలు, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవిగా అమ్మవారు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని విజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ పరమేశ్వర ఆలయంలో దేవి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్దలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండోరోజు అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.



## మనోరమ బ్యాంకెట్ హాళ్లను ప్రారంభించిన మేయర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలో హోటల్ మనోరమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విశాలమైన బ్యాంకెట్ హాళ్లను సోమవారం మేయర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సౌకర్యాలతో బ్యాంకెట్ హాళ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వివాహాలు, నిశ్చితార్థాలు,పుట్టినరోజు వేడుకలు, ఇతర శుభకార్యాలకు అనువుగా రెండు హాళ్లను అందుబాటులోకి తేవడం సంతోషకరమన్నారు. అతిథులకు రుచికరమైన ఆహారం,విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ,కార్పొరేటర్లు ఏదుల శ్రీధర్ రెడ్డి,గుమ్మల జానకి మోహన్ రెడ్డి,కంచరకుంట్ల వెంకట్ రెడ్డి,దోనాల నాగార్జున రెడ్డి,కత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం ప్రతిపాదించిన మార్గాన్ని మార్చేందుకు ప్రయత్నం



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోందని ప్రజా ప్రయోజనాలే పరమావదిగా ఉండాల్సిన అభివృద్ధి ప్రాజెక్టులో వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు చోటు కల్పిస్తున్నారని భారతీయ యువమోర్చా రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ ద్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్యూచర్ సిటి పేరుతో బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని మార్చేందుకు క్యాబినెట్ తీర్మాణం చేసి కేంద్రానికి పంపడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. సోమవారం బిజేపి కంటెన్మెంట్ అభ్యర్థి వేలంగిరాజు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైద్రాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా కోదాడ, నందిగామ, విజయవాడ వైపు 369వ జాతీయ రహదారి వెంబడి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తీసుకవచ్చి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించాలని సవాల్ విసిరారు. నకిరేకల్, సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఒక్కతాటిపైకి రావాలని సంకినేని వరుణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓర్సు వెళంగిరాజు, బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి కిట్టు, వంగాల పిచ్చయ్య, శివ, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్థానిక ఎస్ఐను సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని నక్కగూడెం గ్రామానికి చెందిన మాలోతు సైదా కుమార్తె మల్లేశ్వరి మృతిపట్ల అమానుషంగా ప్రవర్తించిన స్థానిక ఎస్ఐను సస్పెండ్ చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 సంవత్సరాల మల్లేశ్వరిని జ్వరం కారణంగా హుజూర్‌నగర్ ప్రభుత్వం ఆసుపత్రి నందు అక్టోబర్ 6న అడ్మిట్ చేయగా 10వ తేదీ వరకు ఆరోగ్యంగా ఉన్న పాప ఆ రోజు మధ్యాహ్నం ఓ వైద్యుడు చేసిన వైద్యం కారణంగా అపస్మారక స్థితికి వెళ్ళిందని ఆరోపించారు. అక్కడ ఉన్న సిబ్బంది ఆ పాపను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఈ లోప పాప మరణించడం విచారకరమన్నారు. ఇది పూర్తిగా చికిత్సలో జరిగిన వైఫల్యమై అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎస్ఐ చనిపోయిన పాప ఉన్న అంబులెన్స్‌ను సుమారు 3 గంటలకు పైగా కనిపించకుండా హైజాక్ చేయడం దేనికి నిదర్శమని ప్రశ్నించారు. పరామర్శించిన వారిలో నాయకులు అడ్వకేట్ నగేష్ రాథోడ్, జీవల రవీందర్, దొంగరి నరేష్, దొంగరి సైదయ్య, పాండు జీవల, మాలోత్ చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగకు సిద్ధమైన పల్లెలు

**ప్రజాపక్షం/డిండి;** దసరా పండుగకు సిద్ధమైన పల్లెలు తమ సొంతూరు ప్రజలకు పండగకు ఆహ్వానం పలుకుతున్నాయి. నల్గొండ జిల్లా గుండ్లపల్లి మండలంలోని పెద్దతండా సర్పంచ్ కాట్రావత్ చెట్టెమ్మ శంకర్‌నాయక్ గత పది రోజులుగా గ్రామ ప్రజలు పండగ పూట ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు,వసతులు కల్పిస్తున్నారు. పట్నం నుండి పల్లెకు వచ్చే ప్రజలకు గరామ సర్పంచ్‌గా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/నాంపల్లి :** మండల కేంద్రానికి చెందిన కత్తుల రాజేష్(35) ఇటీవలే మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది.ఈ నేపథ్యంలో గ్రామస్తులు, యువత మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ గ్రామస్తులు కలిసి రూ.15వేలు, పెరుమాళ్ళ దేవ నివాస్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. రాజేష్‌కు భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక సాయం అందించడం పట్ల పలువురు గ్రామస్తులు యువతను అభినందించారు.





## రబీ సాగుపై వీడియో కాన్ఫరెన్స్

**ప్రజాపక్షం/నూతనకల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తాళ్ళసింగారం, మిర్యాల, దిర్శనపల్లి రైతు వేదికల్లో రైతుల కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చరవాణి ద్వారా రైతులకు సందేశాన్ని అందించి తగు సూచనలు చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను వేయాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి ఎంపి భారతి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సునీత, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏఈ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఏఈఓలు, పంచాయితీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించాలి



**ప్రజాపక్షం/నాంపల్లి :** ఎల్‌నినో ప్రభావం,వాతావరణ మార్పుల నేపథ్యంలో నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ వర్షాభావం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు ఎల్‌నినో ప్రభావం,మరోవైపు రోజుకు 7 నుంచి 9 గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం,కొమ్ము లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవినవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని ఎన్ఆర్ఎస్ కళాశాల వెనుక ఉన్న శ్రీమన్నారాయణ కాలనీలో జై భవాని గ్రూప్ ఆధ్వర్యంలో దేవినవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భవాని గ్రూపు సభ్యులు వెంకటరమణ, శాంతి, రేణుక, సావిత్రి, స్వప్న, ఐశ్వర్య, నాగమణి, మాధవి, రాజేశ్వరి, ధనలక్ష్మి, త్రివేణి, వక్కంతుల మట్టపల్లిరావు, కనకచారి, సతీష్, బండి శ్రీను పాల్గొన్నారు.

## ద్వంద్వ వైఖరి మానుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బుల్లెట్ ట్రైన్ మొదటిగా ప్రకటించిన ప్రకారం జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా అలాట్మెంట్ ఖరారు చేయాలని ఈ విషయంలో రాజకీయ పార్టీలు వైఖరి మానుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, ఉద్యమ సలహాదారు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలో బిఆర్ఎస్ మహిళా విభాగం మహిళా నాయకురాళ్ళు అంజమ్మ కరుణశ్రీ, శ్రీదేవి, భవాని, ఎండి సల్మా, వాంకుడోత్ పద్మ, మాణిక్యమ్మ, నస్రిన్, భాను, రజిని, పావని, విజయ, స్వర్ణ, లక్ష్మి దీక్షలో కూర్చోగా వారికి సంఘీభావం తెలిపారు.

